**Publication: Namasthe Telangana** **Date: Thursday, 22nd January, 2015**

**Edition: Hyderabad**

# ‘హ్యాపీ ఇండియా’ విజేతలుగా సంస్కృతీ ది స్కూల్ విద్యార్థులు

నమస్తే తెలంగాణ, బంజారాహిల్స్ : సమాజంలో మార్పులు తీసుకువచ్చేందుకు ఉపయోగపడే ఆలోచనలను వెలికి తీసేందుకు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇటీవల నిర్వహించిన ‘హ్యాపీ ఇండియా’ ప్రాజెక్టులో సరూర్‌నగర్‌కు చెందిన సంస్కృతీ ది స్కూల్ పాఠశాలకు చెందిన నాలుగు జట్లు హైదరాబాద్ విజేతలుగా నిలిచాయి. ఈ నాలుగు జట్లు ఫిబ్రవరి 7న ముంబయిలో జరిగే జాతీయ స్థాయి సదస్సులో తమ ఆలోచనలను పంచుకునే అవకాశం దక్కించుకున్నాయని ఇండియా ఫస్ట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మోహిత్ రోచ్లానీ తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 15 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, వారిలో 25అత్యుత్తమ ఆలోచనలను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.



విద్యార్థులతో సంస్థ సీఎంఓ మోహిత్